వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

నేడు మదనపల్లెకు

# ముఖ్యమంత్రి రాక

## సిద్ధం సభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి, ఎంపిలు



మదనపల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేడు మదనపల్లెకు విచ్చేస్తున్నట్లు రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి బస్సు యాత్రలో భాగంగా మదనపల్లెలో నిర్వహించే సిద్ధం సభకు అన్ని ఏర్పాటు పూర్తి అయ్యాయని, మేము సిద్ధం నినాదంతో జరగనున్న సభ కదిరిరోడ్డు టిప్పుసుల్తాన్ మైదానంలో నిర్వహించేందుకు సిద్ధమైందన్నారు. ఈ సభా ప్రాంగణ ఏర్పాటు గత నాలుగు రోజులుగా రాష్ట్ర విద్యుత్, భూగర్భగణుల, అటవీశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, సిఎం ప్రోగ్రామం కోఆర్డినేటర్ తలశిల రఘురామ్, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, అభ్యర్థి నిస్సార్‌అహ్మద్‌లు పరిశీలించి అన్ని ఏర్పాట్లు చక్కదిద్దారు. సభా ప్రాంగణం పరిశీలన అనంతరం కార్యకర్తలతో సమావేశమై సిఎం సభ విజయ వంతానికి పలు సూచనలు ఇచ్చారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి తదితరులు కలరు.

# వైసీపీకి

# చెక్ పెట్టేందుకే బరిలోకి..

- ఎంపీగా అవినాష్ పోటీ చేయకపోవచ్చు
- మా స్థానాలు మారే అవకాశం ఉంది
- వైసీపీ పాలనలో నష్టపోని రంగు లేదు
- రాజకీయం ఇక మీదట సీరియస్‌గా ఉంటుంది
- మాజీ మంత్రి బీజేపీ అభ్యర్థి ఆదినారాయణరెడ్డి




జమ్మలమడుగు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: వైసీపీకి చెక్ పెట్టేందుకే బరిలో ఉన్నామని మాజజీ మంత్రి, జమ్మలమడుగు బీజేపీ అభ్యర్థి చదిపిరాల్ల ఆదినారాయణరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల పొత్తు రాష్ట్ర అభివృద్ధి కోసమే అని తేల్చి చెప్పారు

## . సీఎం జగన్ గెలుపు.. అభివృద్ధికి మలుపు
-



శిబ్యాల గ్రామంలో ఇంటింటా విస్తృత ప్రచారంలో ఎమ్మెల్యే

రాయచోటి గ్రామీణ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: సీఎం జగన్ గెలుపు అభివృద్ధికి మలుపు అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి రూరల్ శిబ్యాల గ్రామంలో ఉదయం 5.30 గంటలకే ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని నార్వపల్లె, బలిజపల్లె, రెడ్డివారిపల్లె, హరిజనవాడ, సిద్ధారెడ్డిపల్లె కాలనీ, రోడ్డు వార దళిత కాలనీ, శిబ్యాల కస్పా, నక్కల మొఠ్రంరాచలపల్లె తదితర గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. జగనన్న పాలనలో జరిగిన మేలును వివరిస్తూ మరింత సంక్షేమ, అభివృద్ధి పాలన అందాలంటే జగన్‌ను మరోసారి సీఎంను చేయాలని ఇంటింటా ప్రజలకు శ్రీకాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థి పోటీ చేయుచున్న తనకు ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రీకాంత్‌రెడ్డి కోరారు. శిబ్యాలలోసంక్షేమ పాలనకు ప్రజలు జేజేలు పలికారన్నారు. పింఛన్ల కోసం మళ్లీ ఎదురు చూపేలే అని తెదేపా నాయకులు వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీని అడ్డుకోవడం సరికాదన్నారు. కావునా వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నేడు వైఎస్ షర్మిల కడప పర్యటన

## – జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం హైదరాబాదు నుంచి ప్రత్యేక విమానం ద్వారా ఏపీ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్.షర్మిలా కడప విమానాశ్రయంలో దిగి అక్కడి నుంచి ఇడుపుల పాయలో వైఎస్ఆర్ ఘాట్ సందర్శిస్తారన్నారు. సాయంత్రం 4 గంటలకు కడప హౌసింగ్ బోర్డులోని జమాయతే ఉలిమ హింద్ సంస్థను సందర్శిస్తారన్నారు. రాత్రి 8 గంటలకు తిరిగి ఇడుపులపాయకు చేరుకొని అక్కడే బస చేస్తారన్నారు. 3వ తేదీ బుధవారం తిరిగి ప్రత్యేక విమానంలో హైదరాబాదు బయలుదేరి వెళ్తారన్నారు. ఈ సమావేశంలో సిటీ అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోపూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అభివద్దే ధ్యేయంగా పనిచేసిన ఏకైక వ్యక్తి కిరణ్

పీలేరు, ఏప్రిల్ 01 ప్రభాతవార్తః

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా పనిచేసిన అతి కొద్ది కాలంలోనే రాష్ట్రాన్ని కులమతాలకు అతీతంగా రాష్ట్రాభివద్దే ధ్యేయంగా భావించి పనిచేసిన వ్యక్తి కిరణ్‌కుమార్‌రెడ్డి అని గతంలో పలువురు ప్రముఖులు కొనియాడారు. అయితే గత మూడు సార్లు ఓటమి లేకుండా పీలేరు శాసన సభ్యులుగా గెలుపొంది చీఫ్‌విప్, స్పీకర్, సీఎం పదవినిఅధిరోహించిన అనంతరం పీలేరు నియోజకవర్గంలో అభివద్ది దిశగా సుమారు 600కోట్లు రూపాయలతో పీలేరు నియోజకవర్గంలోని పలు రకాల అభివద్ది కార్యక్రమాలకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తిచేయించారు. ఈదిశగా ప్రయాణిస్తున్న తరుణంలో అనుకోని విధంగా ఆయన వ్యక్తిగత కారణాలతో గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయాలకు దూరంగా ఉండటంతో రాష్ట్ర ప్రజలు ముఖ్యంగారాయలసీమ జిల్లాల ప్రజలు సంకటస్థితిలో ఉన్నట్లు తెలిసింది. అయితే గత ఏడాది క్రితం భారతీయ జనతాపార్టీలో సభ్యత్వం తీసుకున్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి బీజేపీ వైపు అడుగులు వేయడమే కాకుండా నియోజకవర్గంలో అందరిని కలిసేందుకు పలుమార్లు కలికిరికి రావడమే కాకుండా అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ అందరితో సక్యతగా మెలిగేవారు. అయితే గత కొద్దిరోజులు క్రితం రాజంపేట పార్లమెంటు బీజేపీ అభ్యర్థిగా ప్రకటించడంతో పీలేరు నియోజకవర్గ ప్రజలతో పాటు రాజంపేట పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని నియోజకవర్గాల ఉమ్మడి అభ్యర్థులు తెదేపా, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గట్టి పోటీ అని నిర్ధారించుకున్నారు. కిరణ్‌కు ఘన స్వాగతంఃభాజాపా, తెదేపా, జనసేన పార్లమెంటు రాజంపేట అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం మొట్ట మొదటిగా జిల్లాకు గత రెండు రోజులు క్రితం రావడంతో కర్నాటక సరిహద్దులో పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి శాసన సభ అభ్యర్థులతో పాటు పలువురు మత గురువులు ఆయనకు స్వాగతం పలికేందుకు బారులు తీరిన సంగతి తెలిసిందే, గత రెండు రోజులుగా తన సొంత మండలం కలికిరిలో బీజేపీ కార్యాలయాన్ని




ప్రారంభించడంతో ఆయనను కలిసేందుకు రాజంపేట, రైల్వేకోడూరు, మదనపల్లె, తంభళ్లపల్లె, పుంగనూరు నియోజకవర్గాల నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు ఆయనను కలిసేందుకు తమ మద్దతు ప్రకటించేందుకు బారులు తీరి వస్తుండటం హర్షించదగ్గ విషయం.అలుపెరగని రాజకీయ యోదుడు కిరణ్ః అతిచిన్న వయస్సులోనే తండ్రి ఆశయాలను కొనసాగించడానికి రాజకీయాలలో ప్రవేశించి పలుమార్లు శాసన సభ్యులుగా గెలుపొందడమే కాకుండా ప్రజలతో నిత్యం అలుపెరగని రాజకీయ యోధుడుగా మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి ముద్ర ఉందని పలువురు తెలుపుతున్నారు.

### పలువురు మైనారిటీ నాయకులు మద్దతుః

పలువురు మైనారిటీ నాయకులు రాత్రి సమయాలలో బాజాపా కార్యాలయంలో కిరణ్‌కుమార్‌రెడ్డితో మంతనాలు జరుపుతున్నారు. ఏది ఏమైనప్పటికి మాజీ సీఎం హోదాలో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి రాజంపేట నియోజకవర్గంలో పోటీ చేస్తుండటంతో పలురసవత్తర రాజకీయాలు రాసుకుంటున్నాయి. పీలేరు నియోజకవర్గ శాసన సభ అభ్యర్థిగా తెదేపా కిరణ్ సోదరుడు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి కేటాయించడంతో నియోజకవర్గంలోని ప్రజలుఅన్నదమ్ముల కలయికతో గెలుపే ధ్యేయంగా రాత్రంభవల్లు ప్రతి గ్రామంలోని ప్రతి కార్యకర్తతో కలుస్తుండటం హర్షించదగ్గ విషయమని పలువురు కొనియాడుతున్నారు. ఏది ఏమైనప్పటికి కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా పనిచేసిన

**కులమతాలకు అతీతంగా**

**ఓటరు నాడి తెలుసుకున్న వ్యక్తి కిరణ్**

**వందల కోట్లతో పీలేరు నియోజకవర్గ అభివద్ది చేసిన ఘనత మాజీ సీఎందే**

**అలుపెరగని రాజకీయ యోధుడు కిరణ్**

అనతి కాలంలోనే దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన సైనిక్‌స్కూల్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ దళాల శిక్షణ కోసం సుమారు 500 ఎకరాలు భూమిని కేటాయించి వారికి కావాల్సిన సదుపాయాలు కేటాయించడంలో ముఖ్య పాత్ర పోషించారు. అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తు దష్టిలో ఉంచుకుని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలతో పాటు మహిళా డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలను సైతం మంజూరు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కిందని నియోజకవర్గ ప్రజలు ఆనందరం వ్యక్తం చేస్తున్నారు.

# టీడీపీ హయాంలోనే బీసీల అభివృద్ధి

## - జయహో బీసీ సభలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

గాలివీడు, ఏప్రిల్ 1(ప్రభాతవార్త):



టీడీపీ హయాంలోనే బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని రాయచోటి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాలివీడు మండల కేంద్రంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా నిలిచిన బీసీలను రాజకీయంగా ఉన్నత స్థాయిలో నిలిపింది టీడీపీయేనని కితాబిచ్చారు. సంపద సృష్టికర్త చంద్రబాబు అయితే వాటిని తాకట్టు పెట్టి బతికే స్థాయికి జగన్ దిగజారిపోయారని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని, అందు కోసమే బీజేపీ, జనసేనలతో కలిసి పోటీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కార్పొరేషన్లతో పాటు టీడీపీ హయాంలో ఇచ్చిన రుణాలు కూడా నిలిపివేశారన్నారు. బీసీల విషయంలో ఎన్టీఆర్ చూపిన బాటలోనే చంద్రబాబు పయనిస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు ఉన్నత స్థానం ఉంటుందన్నారు. జనాభాలో సగం ఉన్న బీసీ వర్గాల ఓట్లను కొల్లగొట్టిన వైసీపీ ఎన్నికల అనంతరం వారికి నష్టం చేకూర్చిందన్నారు. మరోసారి జగన్ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు బీసీలకు చేయూతనందించారన్నారు. బీసీలను వంచించిన వైసీపీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. దశాబ్దాల కాలంగా ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తున్న తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి చంద్రబాబునాయున్ని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# పొన్నేటిపాళెంలో టిడిపి ఎన్నికల విస్తృత ప్రచారం

## గెలిపించాలంటూ షాజహాన్‌బాషా అభ్యర్థన



మదనపల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని పొన్నేటిపాళెం గ్రామ పంచాయితీలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలతో ముఖాముఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా షాజహాన్‌బాషా మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలంటూ ప్రజలను కోరారు. గత ఐదేళ్ళుగా వైకాపా అరాచకాలు ఎక్కువై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తేనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయన్నారు. టిడిపిని ఆదరించి మళ్ళీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును గెలిపించాలని కోరారు. నాదేళ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ ఎన్నికల్లో వైకాపాకు బుద్ధిచెప్పి టిడిపిని గెలిపించాలన్నారు. అందరికి అందుబాటులో ఉండే షాజహాన్‌బాషా ఎమ్మెల్యేగా గెలిపొందితే నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాదేళ్ళ విద్యాసాగర్, ఆర్‌జె.వెంకటేష్, గుర్రప్పనాయుడు, దొరస్వామినాయుడు, మాజీ సర్పంచ్ తిరుమలప్ప, చంద్రశేఖర్‌నాయుడు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారులకు రెవెన్యూ సిబ్బంది అండ

**భూ కబ్జాలపై అధికారుల నిర్లక్ష్యం**

**ఇదే అదునుగా భావించి కిందిస్థాయి సిబ్బంది నిలువుదోపిడి**

**: పట్టించుకోని ఉన్నతాధికారులు**

బద్వేలు, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : కడపజిల్లాలో ఎక్కడాలేని భూ కబ్జాలు బద్వేలులో పెరిగిపోతుండడంతో ఇదే అదునుగా భావించిన కబ్జాదారులు రెవెన్యూ సిబ్బంది అండదండలతో రెచ్చి పోతున్నారు. ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా ఉండడం వలన కిందిస్థాయి సిబ్బంది నిలువునా దోచుకుంటున్నారు. ఎక్కడ కబ్జాలు జరుగుతున్నాయో ముందుగానే పసిగట్టి ఆ ప్రాంతానికి వెళ్లి కబ్జాదారులను బెదిరించి సిబ్బంది తమ చేతివాటాన్ని ఉపయోగిస్తున్నారు. ఉన్నతాధికారులకు తెలియజేస్తామని హెచ్చరిస్తూ సిబ్బంది నిలువుదోపిడికి పాల్పడుతున్నట్లు సమాచారం. పత్రికలలో భూ కబ్జాల గురించి వచ్చిన వెంటనే ఉన్నతాధికారులకన్నా ముందు సిబ్బంది ఆ ప్రాంతంపై నిఘా పెడతారు. మొత్తం సమాచారాన్ని సేకరించి వాటి విలువను అంచనా వేసి అధికారులకు నివేదిక ఇస్తున్నట్లు డ్రామాలాడుతూ వారితో బేరసారాలు కుదుర్చుకుని తర్వాత మాములు తీసుకోవడం పరిపాటిగా మారింది. గోపవరం మండలం, మడకలవారిపల్లె పరిధిలో అనేక భూ కబ్జాలకు నిలయంగా మారినప్పటికీ వీటన్నిటికి ఈ ప్రాంత సిబ్బంది తన చేతివాటాన్ని ఉపయోగిస్తున్నట్లు సమాచారం.ఈ ప్రాంతంలో అనేక ప్రభుత్వ స్థలాలు రోజురోజుకు ఏదో ప్రాంతంలో కబ్జాకు గురవుతున్నాయి. వాటినిరక్షించాల్సిన రెవెన్యూ సిబ్బంది కబ్జాదారులకు అండగా నిలువడంతో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ స్థలాలలో వేసిన హెచ్చరిక బోర్డులు కూడా తొలగించడానికి కూడా ఆ రెవెన్యూ సిబ్బంది చేతివాటం ఉన్నట్లు స్పష్టమవుతోంది. నిత్యం మడకలవారిపల్లెలోని ప్రతి సర్వేనెంబరులో ఆ సిబ్బంది కన్నేస్తున్నారు. ఎక్కడ ఏమి జరిగినా సిబ్బందికి సమాచారం చేరవేయడం వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోవడం వారితో బేరసారాలు కుదుర్చుకున్నట్లు సమాచారం. ఈ మధ్యకాలంలో మహమ్మద్ కాలనీ, ఆర్టీసీ బస్టాండు, ఆర్టీసీ




బస్టాండుకు ముందు భాగంలోని ఆక్రమణలతోపాటు పూసలవాడలో ఉన్న ఆక్రమణలపై పత్రికలలో కథనాలు వస్తే వాటిపై పరిశీలించాలని రెవెన్యూ సిబ్బందికి తెలిపితే నేరుగా వారితో బేరసారాలు కుదుర్చుకోవడమే కాకుండా పత్రికలలో వచ్చిన శీర్షికలపై ఏ విధంగా తెలిపాలనే విషయాన్ని కబ్జాదారులకు వివరించినట్లు సమాచారం. ప్రభుత్వ భూములు కాపాడుకోవాల్సిన సిబ్బందే ఇలా లక్షల రూపాయలు గడిస్తూ కబ్జాదారులకు అండగా ఉండడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవడంలేదు. మడకలవారిపల్లెలో జరిగిన భూ కబ్జాలపై అధికారులు సమాచారం సేకరిస్తే భూకబ్జాదారులకు ఎవరి అండదండులు ఉన్నాయి, ఆ సిబ్బంది ఎవరు అనేది బట్టబయలు అయ్యే అవకాశం లేకపోలేదు. హెచ్చరికబోర్డులు తొలగించిన ప్రతి భూ కబ్జాలపై చర్యలు జరిపితే ఎవరి హస్తం ఉందో అర్థమవుతుంది. ఇలాంటి

# ప్రతి ఒక్కరి సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం



బ్రహ్మంగారిమఠం, ఏప్రిల్ 01 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరి సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటికి ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తిరుగుతూ ప్రచార కార్యక్రమం చేపట్టారు. వారు ఇరువురు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభునగర్ , వీరనారాయణ పురం , బ్రహ్మంగారి పురవీధుల గుండా పాతూరు, కొత్తూరు వైసీపీ కార్యకర్తల మధ్య ప్రతి ఒక్క ఇల్లు,మరియు షాపుల వారిని వైసీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరిందని, ప్రజల సంక్షేమం, అభివృద్ధేధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని , మరళా జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని, మీ చల్లని దీవెనలు ముఖ్యమంత్రికి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం, జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, సర్పంచ్ చంద్ర ఓబుళరెడ్డి,వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులు రత్నకుమార్ యాదవ్, మాజీ ఎంపీటీసీ గాజుల రామయ్య, ఎల్లటూరు శివారెడ్డి, బోళా శ్రీనివాసులు, ఎంపీటీసీ మనోహరాచారి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూపశ్రీ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



కొమ్మాది చైతన్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినీ రూపశ్రీ మృతిపై సమగ్ర విచారణ జరిపి, కారకులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర కార్యదర్శి గణేష్, పీడీఎస్‌యూ నగర నాయకులు మనోజ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ పారదర్శకంగా చేయాలి

### - ఎంపీడీవో రామకృష్ణ



కలికిరి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

మండలంలోని పంచాయతీల్లో లబ్ధిదారులకు ఈనెల 3 నుంచి పంపిణీ చేయనున్న పింఛన్ల పంపిణీ పారదర్శకంగా జరపాలని ఎంపీడీవో రామకృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పింఛన్ల పంపిణీపై పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున పింఛన్ల పంపిణీ బాధ్యత పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిపై ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఈ సమావేశంలో కలికిరి ఎంపీడీవో కార్యాలయ ఏవో వేమ నారాయణ, కలికిరి పంచాయతీ ఈవో గురుమోహన్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం కిరణ్‌ను కలిసి విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు

కలికిరి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని సోమవారం చిత్తూరు జిల్లా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చింతపర్తి మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. మహేష్ విశ్వహిందూ పరిషత్‌లో గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా బీజేపీ నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని ఎంపిక చేయడంతో మహేష్ మాజీ సీఎం కిరణ్‌ను కలిసి అతని గెలుపు కోసం ఓ సైనికుడిలా కృషి చేస్తానని మద్దతు పలికారు. పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల్లో పర్యటించి కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తానన్నారు.

## టీడీపీతోనే విద్యార్థి, యువత భవిష్యత్తు : పుత్తా



కమలాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలిస్తేనే విద్యార్థి, యువతకు భవిష్యత్తు ఉంటుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. సోమవారం ఆయన కమలాపురం పట్టణంలోని పీవీఎస్ఆర్ కళాశాల విద్యార్థులతో ముచ్చటించారు. చంద్రబాబునాయుడు సీఎం అయితే రాష్ట్రంలో యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. మన టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత యువగళం నిధులతో ఉద్యోగం వచ్చే వరకు ప్రతి నెలా రూ.3వేలు ఇస్తామని, గతంలో కూడా టీడీపీ ప్రభుత్వ హయాంలో యువతకు రూ.2వేలు నిరుద్యోగ భృతి ఇచ్చామని గుర్తు చేశారు. పీజీ విద్యార్థులకు జగన్ ప్రభుత్వం ఫీజులు నిలిపివేసిందని చంద్రబాబు సీఎం అయితే కాలేజీ ఫీజులు ప్రభుత్వం పాత పద్ధతిలో నిర్వహిస్తుందని, ప్రతి విద్యార్థి చదువుకునేలా ప్రభుత్వ భరిస్తుందన్నారు. మీ మొదటి ఓటు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడమే కాకుండా భావితరాలకు బాసటగా నిలిచి మీ భవిష్యత్తుకు మీరే రూపకల్పన చేసుకోవాలంటే విద్యార్థులు, యువత చేతుల్లోనే నిర్ణయం ఉందన్నారు.

## నూతనంగా ఏర్పడిన ఆర్యవైశ్య కమిటీ



కమలాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: కమలాపురంలో నూతనంగా ఏర్పడిన ఆర్యవైశ్య కమిటీ మాలేపాటి లక్ష్మీదేవి, చుండూరు జయశ్రీ సభ్యులు కామిశెట్టి రమణయ్య, మాలేపాటి మల్లికార్జునరెడ్డి, సురేష్, గాజులపల్లి శేఖర్, బచ్చు సుబ్రమణ్యం, భోజపాటి సుధాకర్, అంబటి సురేష్, చాటకొండు గోపాలకృష్ణలను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సన్మానించారు.

## తాగునీటి ఎద్దడిని సమర్ధవంతంగా ఎదుర్కొందాం

### - ఎంపీడీవో కృష్ణమూర్తి



తంబళ్లపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలంలోని సచివాలయాల పరిధిలోని 21 పంచాయతీలలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఏర్పడినా అధికార యంత్రాంగం సమర్ధవంతంగా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో కృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం ఈఓఆర్డీ దిలీప్ కుమార్ నాయక్‌తో కలిసి మండల స్థాయిఅధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష జరిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా జాగ్రత్తలు తతీసుకోవాలని హెచ్చరించారు. ఈ సమీక్షలో ఏఈ హరినాథ్, మండలంలోని కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె రైతు బిడ్డను నాకు అవకాశం ఇవ్వండి

### - కొండా నరేంద్ర



తంబళ్లపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

దశాబ్దాలుగా పూర్తిగా వెనకబడిన తంబళ్లపల్లె ప్రాంత రైతుల కష్టనష్టాలను చూసిన రైతు బిడ్డను వారి సమస్యలు పరిష్కారానికి నాకు ఎమ్మెల్యేగా ఒక సారి అవకాశం ఇవ్వాలని తెదేపా నేత కొండా నంరేంద్ర కోరారు. సోమవారం ఆయన తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, మాధవ, గల్లా భాస్కర్, మురళీ, మహేష్, వందలాది మంది టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైసీపిదుష్ప్రచారాన్ని నమ్మకండి...టిడిపికన్వీనర్‌ప్రసాద్

పెద్దమండ్యం ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలప్రదాన అధికారి ముఖేష్‌కుమార్‌మీనా వాలంటీర్లతో పెంక్షన్‌పంపిణీని చేయకూడదని వారివద్దనుండి సెల్‌పోన్లు,ట్యాబులు మండలఅధికారులు స్వాదీనం చేసుకోవాలని ఆదేశాలు జారీచేశారని టిడిపిమండల కన్వీనర్ సిద్దవరం ప్రసాద్‌అన్నారు.దీన్ని అలుసుగా తీసుకుని వైసీపినాయకులు వాలంటీర్లచే పెంక్షన్ పంపిణీని చంద్రబాబు నాయుడు నిలిపివేయించాడని దుష్ప్రచారం చేస్తున్నారు.రెండునెలలతరువాత యదావిదిగా మళ్ళీవాలంటీర్లే ఇంటికివచ్చి పెంక్షన్ ఇస్తారని తెలిపారు.వైసీపికుట్రలనునమ్మిమోసపోవద్దనిజనసేననాయకులుఅష్రాఫ్.ప్రలకుపిలుపునిచ్చారు.

## నేటినుండి గడపగడపకు టిడీపి సూపర్‌సిక్స్‌ప్రచారం

పెద్దమండ్యం ఏప్రిల్ 1 ప్రభాతవార్త

నేటినుండి పెద్దమండ్యంలో ఉమ్మడిటిడిపి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి టిడిపిసూపర్‌సిక్స్ పథకాలతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ప్రసాద్,గ్రామఅధ్యక్ష్యుడు గంగాదరలు తెలిపారు.ఉదయం6గంటలకు గడపగడపకు వెళ్ళి తెలుగుదేశం ప్రభుత్వంఅందిస్తున్‌ఆరుపథకాలను వివరిస్తూప్రచారంచేయనున్నారు.అనంతరంజయహోబీసిసమావేశాన్ని జయచంద్రారెడ్డిఅధ్యక్ష్యతన నిర్వహించి పలుసూచనలుచేయనున్నట్లు తెలిపారు.టిడిపి,బిజేపి,జనసేన కార్యకర్తలు నాయకులు,అధికసంఖ్యలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అందరికిభోజనవసతి కల్పించినట్లు తెలిపారు.

## మైదుకూరులో 2,3 తేదిలలో విద్యుత్‌కు అంతరాయం,

మైదుకూరు ఏప్రెల్ 1, ప్రభాతవార్త : కడపలోని 220కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మైదుకూరుకు వచ్చే 220కెవి ఫీడర్‌కు 2,3తేదిలలో(మంగ్లవారం మరియు బుధవారం) మరమ్మత్తు చెపట్టనున్న కారణంగా విద్యుత్‌కు అంతరాయం కలుగవచ్చని ఎ.ఈ రామభద్రయ్య తెలియజేశారు.కావునా రైతులు,ప్రజలు గమనించవలసినదిగా తెలియజేశారు.

## సచివాలయ, గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీకి నిధుల కొరతే

### - ఆర్.శ్రీనివాసరెడ్డి, మాధవిరెడ్డి

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధుల కొరతే కారణమని ఎన్నికల కమిషన్, తెదేపా కాదని టీడీపీ కడప పార్లమెంటు అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవిరెడ్డిలు అన్నారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిధులను సొంత కాంట్రాక్టర్లకు దోచి పెట్టి పెన్షన్ల సొమ్ము ఖజానాలో లేకుండా ఖాళీ చేశారన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచే ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని జగన్‌రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదు? ఖజానాలో నిధులు లేకనే కదా? అని ప్రశ్నించారు. పింఛను పంపిణీ చేయలేక తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి జగన్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌పైనా, నిమ్మగడ్డ రమేష్‌కుమార్, టీడీపీపైన దుష్ప్రచారం చేయిస్తున్నారన్నారు. వైకాపా కార్యక్రమాల్లో పాల్గొనకుండా వాలంటీర్లను ఎన్నికల కమిషన్ దూరంగా పెట్టిందన్నారు. పింఛన్లు పంపిణీ సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే చేయాలనిప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నామన్నారు.

## పట్టణంలో విస్తృతంగా కవాతు

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాలతో త్రీటౌన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలతో రామేశ్వరం, బొల్లవరం ప్రొద్దుటూరు పట్టణ పరిదిలో విస్తృతంగా కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

## ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలి

ప్రొద్దుటరు క్రైం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: గత నెల శుక్రవారం పూజారి ఇమాంబి అనే రోగి కడుపు నొప్పి బాధతో ఆసుపత్రిలో చికిత్స కొరకు వెళ్లగా ఆమెకు సరైన చికిత్స సరైన సమయానికి అందించలేదు. సంబంధిత మెడికల్ సూపరింటెండ్ వారికి విషయాన్ని తెలియజేయాలని చూడగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు కాబట్టి జిల్లా ఉన్నతాధికారులైన జేసీకి ఏపీవీవీపీ ఆసుపత్రుల అధికారి డీసీహెచ్ఎస్ వారికి రోగి భర్త రాజు, ఎస్సీ జన సంఘం నాయకులు పసుపులేటి శివకృష్ణలు ఫిర్యాదు చేశారు. ప్రశ్నించినందుకు ఆయన రౌడీలా ప్రవర్థించడం సరికాదన్నారు. తక్షణమే ఆయన్ను సస్పెండ్ చేయాలని దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి డిమాండ్ చేశారు. ఇటువంటి అధికారిని కలెక్టర్ చొరవ తీసుకొని తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు.

## కొత్తూరులో ఎన్నికల ప్రచారం

### - టీడీపీ రాష్ట్రష ఉపాధ్యక్షుడు పుత్తా



పెండ్లిమర్రి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతీలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ప్రజలను కోరారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, టీడీపీ నాయకులు కిశోర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.15లక్షలు విలువ చేసే కారు, ఎర్రచందనం తో సహా నిందితుడు అరెస్టు



పీలేరు, ఏప్రిల్ 01 ప్రభాతవార్తః పీలేరు ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులకు శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్నారని అందిన రహస్య సమాచారం మేరకు సోమల మండలం కందూరు దగ్గర కాపు కాచి ఉండగా ఒకారు అతివేగంగా రావడంతో ఆపడానికి ప్రయత్నించగా అధికారులను చూసి తప్పించుకునే పారిపోవడంతో వెంబడించడంతో రాయల్‌పేట దగ్గర కారు ఆపి పారిపోవడంతో తాతన్ అనే తమిళనాడుకు చెందిన నిందితున్ని అదుపులోకి తీసుకుని కారుతో సహా రూ.15లక్షలు విలువచేసే ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నట్లు ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. కేసు నమోదుచేసి పారిపోయిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈదాడులలో ఎఫ్ఆర్ఓ వెంకటరమణ, ఎఫ్‌బీఓ ప్రతాప్, చరణ్ సుబ్రమణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సభను జయప్రదం చేయండి

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, ఏప్రిల్ 01 ప్రభాతవార్తః



నేడు మదనపల్లెలో రాష్ట్ర సీఎం వైఎస్సార్ వ్యవస్థాపకులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని ఆసభను నియోజకవర్గంలోని ఆరు మండలాలు కేవి.పల్లె, కలకడ, గుర్రంకొండ, వాల్మీకిపురం, పీలేరు, కలికిరి నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు, పలు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలతో పాటు వైఎస్సార్ పార్టీకి వెన్నుముఖగా ఉన్న మహిళలు వద్దులు పిల్లలతో సహా సభకు హాజరై సభను జయప్రదం చేయాలని పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ పార్టీ చేసిన పలు అభివద్ది కార్యక్రమాలు విజయవంతమైనందునసభను ఉద్దేశించి ప్రసంగించడానికి వస్తున్న సీఎం సభను నియోజకవర్గ ప్రజలు మైనారిటీ నాయకులు, బీసీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీల నాయకులతో పాటు అన్ని విద్యార్థి సంఘాల నాయకులు అత్యధికంగా పాల్గొని పీలేరు నియోజకవర్గం సత్తా చాటాలని ఆయన కోరారు.

## తెదేపా, బాజాపా, జనసేన పార్టీలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

### బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో తనూజారెడ్డి

పీలేరు, ఏప్రిల్ 01 ప్రభాతవార్తః



వచ్చే ఎన్నికల్లో తెదేపా, బాజాపా, జనసేన పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థినల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమాం రెడ్డిలను గెలిపించాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి అన్నారు. పట్టణంలోని నెహ్రూబజారు, పాలాల వీధి తదితర వీధులలో బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్‌లకు ఇవ్వాల్సిన డబ్బును జగన్‌రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లుకు ఊడ్చిపెట్టడం జరిగిందని పెన్షన్ ఇవ్వడానికి ఖజానాలో డబ్బులు లేకపోవడంతో ప్రతిపక్షాలపై బురదచల్లుతూ కొత్త నాటకానికి తెర లేపారన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు మహిళలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిస్సార్ సమక్షంలో వైసిపిలోకి చేరికలు

రామసముద్రం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని ఊలపాడు పంచాయతీ నరసాపురం గ్రామానికి చెందిన దాదాపు 100మందికిపైగా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మాద్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్బంగా వైసిపి నాయకులు సిపి రమణ, తిమ్మయ్య, సుబ్బిరెడ్డిలు మాట్లాడుతూ వైసిపి చేపడుతున్న పథకాలు, నిస్సార్‌అహ్మాద్ మీదున్న నమ్మకంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ మాట్లాడుతూ వైసిపి అన్ని విదాల కార్యకర్తలకు అండగా ఉంటుందని పార్టీకి కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలాంటివారన్నారు. పార్టీలోకి వీరందరిని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేశాపురంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి సతీమణి, సోదరి ప్రచారం

చిన్నమండెం, ఏప్రిల్ 1(ప్రభాతవార్త):



మండలంలోని కేశాపురం గ్రామంలో సోమ వారం రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి భార్య హరితా రెడ్డి, సోదరి శ్రీలత, మాజీ ఎమ్మెల్యే నారాయ ణరెడ్డి కుమారుడు రాహుల్‌రెడ్డి ప్రచారంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటువేసి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కేశాపు రం గ్రామంలో దేవలంపేట గొల్లపల్లె, కేశాపు రంకస్పా, హరిజనవాడ, రెడ్డివారిపల్లె, ముండ్ల వాండ్లకోటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వీరికి గ్రామంలో పూలదండలతో బాణసంచాలు, మంగళవాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు గ్రామస్తులను సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విజయభాస్కర్, మూగి రెడ్డప్ప, అలగాని రెడ్డప్ప, రమేష్‌రెడ్డి, అమరనాధరెడ్డి, నాగిరెడ్డి, భరత్, విజయరెడ్డి, జహీర్, గ్రామ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి



చిన్నమండెం, ఏప్రిల్ 1(ప్రభాతవార్త):

నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తహసీల్దార్ ఆనంద్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని సి.పొలిమేరపల్లి, దేవలంపేటలలో స్వీప్ ఆక్టివిటీ ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భయాందోళనలకు గురికాకుండా నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నదే మా ధ్యేయమన్నారు. అనంతరం ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## సిఏఏ అమలుపై ముఖ్యమంత్రి జగన్ స్పష్టత ఇవ్వాలి

### వీసీకే పార్టీ నేత పిటిఎం శివప్రసాద్ డిమాండ్



మదనపల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

సిఏఏ(పౌరసత్వ సవరణ చట్టం) అమలుపై వైకాపా అధినేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మదనపల్లెలో జరిగే సిద్దంసభలో స్పష్టత ఇవ్వాలని సోమవారం వీసీకే పార్టీ నేత పిటిఎం శివప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లానడుతూ కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల తరహాలో ఏపిలోనూ సిఏఏ చట్టం అమలు చేయబోమని సిఎం ప్రకటించడం అవసరమన్నారు. దీనిపై ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వకపోవడంపై ఆయన మండిపడ్డారు. సిఏఏ, ఎన్ఆర్‌సి వల్ల దేశంలోని ముస్లింలకే కాకుండా అన్ని మతాల ప్రజల ముఖ్యంగా పేద, మధ్య తరగతికి చెందిన వారు నష్టపోతారన్నారు. ఎన్‌పిఆర్ దేశవ్యాప్తంగా అమలు చేస్తే కోట్లాది మంది భారతీయులు తమ పూర్వీకుల రికార్డులు చూపలేక పౌరసత్వం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు వీసీకేపార్టీ కార్యాలయంలో శివప్రసాద్ ప్రకటన విడుదల చేశారు.

## ముస్లిం ఓట్లు అడిగే నైతికహక్కు సిఎం కొల్పోయారు

### కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్



మదనపల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నేడు మదనపల్లెలో జరిగే సిద్దంసభకు ఏ మొఖం పెట్టుకొని విచ్చేస్తున్నారని ముస్లిం ఓట్లు అడిగే నైతిక హక్కు కోల్పోయినట్లు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో సోమవారం మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు చేసింది ఏమీ లేదని ఇచ్చిన వాగ్దానాలు అన్నీ తుంగలో తొక్కారని తెలిపారు. ప్రతి వాగ్దానంలోనూ మాట తప్పిన సిఎం ఓట్లు అడిగే అర్హత కూడా కల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్‌కెబాషా, మీనాకుమారి, సురేంద్రరెడ్డి, ముభారక్‌ఖాన్, రవీంద్ర, సోమశేఖర్, శరత్‌కుమార్ రెడ్డి, సోనూ, అలీ, అల్లాభక్షు, ఖాసీ తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్ల సేవలు నిలిపివేయడం దారుణం

### - మండల వైఎస్ఆర్‌సీపీ కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి

గాలివీడు, ఏప్రిల్ 1(ప్రభాతవార్త):



ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా.. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయిలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలు అందిస్తున్న వలంటీర్ల సేవలు నిలుపుదల చేయడం దారుణమని మండల వైఎస్ఆర్‌సీపీ కన్వీనర్, వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి అన్నారు. వలంటీర్లపై ఎలక్షన్ కమిషన్ ఆంక్షలు టీడీపీ నేతల కుట్రలో భాగమేనని ఆయన వెల్లడించారు. మండల కేంద్రంలోని తన స్వగృహంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం మదనపల్లెలో జరుగు మేమంతా సిద్ధం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పిలుపు మేరకు మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, పార్టీశ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని అభ్యర్థించారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా శ్రీకాంత్‌రెడ్డిలను ఎన్నుకుని అభివృద్ధిని, సంక్షేమాన్ని ఇలాగే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వలంటీర్ల సేవలు నిలుపుదల చేసేందుకు కుట్రలు చేసిన చంద్రబాబు అండ్ కోపై ఆయన మండిపడ్డారు. ఐదేళ్లుగా నిరాటంకంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న నిలిపివేయడం దారుణమన్నారు. దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న వలంటీర్లపై ఆంక్షలు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు లయన్స్‌క్లబ్‌చే ఉచిత కంటి వైద్యశిబిరం

రామసముద్రం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

రామసముద్రం మండల కేంద్రంలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలనో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి ఛైర్మెన్ భాస్కర్‌నాయుడు తెలిపారు. మంగళవారం ఉదయం 9.30గంటల నుంచి మద్యాహ్నం 12.30గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. వైద్యశిబిరంన డాక్టర్ శివకుమార్‌రెడ్డి అర్ఎంపి వారి బిల్డింగ్‌లో నిర్వహిస్తామన్నారు. కంటి పరీక్షలు డాక్టర్ శివ సహకారంతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరానికి విచ్చేసేవారు ఆరోగ్యశ్రీకార్డు, ఆధార్‌కార్డు తీసుకురావాలని తెలిపారు.

## కథోలిక వీజీకి గౌరవ సన్మానం- ప్రసాద్ శాంతి సేవా సొసైటీ

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: కథోలిక మేత్రాసన వీజీ (వికర్ జనరల్) రెవరెండ్ ఫాదర్ బాలరాజు నియామకం ద్వారా సువార్త సేవలు మరింత విస్తారంగా విస్తరిస్తాయని శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగల ప్రసాద్ అభిప్రాయపడ్డారు. మేత్రాసన నూతన వీజీగా నియమితులైన ఫాదర్ బాలరాజుకు ఎంపీఎస్ఎస్ఎస్ వారి కార్యాలయంలో గౌరవ పూర్వకంగా ఆయనను కలిసి శాలువ, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ కడప అపోస్తలిక పాలనాధికారి మోస్ట్ రెవరెండ్ డా.బిషప్ గాలి బాలి తండ్రి నన్ను మేత్రాసన వీజీగా నియమించినందుకు ఆయనకు, మేత్రాసనానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి సేవా సొసైటీ కార్యదర్శి అయ్యారి మునెయ్య, ఏలూరి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, కార్మికులకు, సెక్యూరిటిగార్డులకు పెండింగ్‌లోని వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు, సెక్యూరిటి గార్డులతో ఆయన మాట్లాడి వారి సమస్యలపై అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, పారిశుద్ధ్య




కార్మికులు, సెక్యూరిటి గార్డుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు తిరుమల, అరవింద్, వెంకటరణ తదితరులు పాల్గొన్నారు.

## సోములవారిపల్లెలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు ప్రచారం



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు మండలం సోములవారిపల్లె పంచాయతీ పరిధిలో ఈశ్వర్ రెడ్డి నగర్ ఎంపీటీసీ, ఎంపీటీసీ-2 ప్రాంతాలలో మండల అధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, సర్పంచ్ మోపూరిప్రశాంతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి కుమారుడు రాచమల్లు రాఘవేంద్రా రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటి వల్ల చేకూరిన లబ్దిని ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, సోములవారిపల్లెఉపసర్పంచ్ మాటల కృష్ణారెడ్డి, 1వ ఎంపీటీసీ గోటూరు బాలగురమ్మ, వైసీపీ నాయకులు గోటూరు వెంకటేష్, 2వ ఎంపీటీసీ పళ్లా లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, మాజీ సర్పంచ్ మోతుకూరి సుబ్బారావు, మాజీఎంపీటీసీ సుబ్బయ్య, అడ్వకేట్ సుబ్బయ్య మరియునాయకులు,కార్యకర్తలుపెద్దఎత్తున పాల్గొన్నారు.

## జనారణ్యంలోకి జింక



ఖాజీపేట, ఏప్రిల్ 01, ప్రభాతవార్త: ఖాజీపేట మండల పరిధిలో గల అటవీ ప్రాంతంలో నీరు లేకపోవడంతో వణ్యప్రాణి జింక జనారణ్యంలోకి వచ్చింది. వచ్చిన జింకను కుక్కలు వెంబడించడంతో జింకకు గాయాలయ్యాయి.పత్తూరుకు చెందిన కొందరు ముస్లిం యువకులు గాయపడిన జింకను కాపాడి తమ సంరక్షణలో ఉంచుకొని దానిని ఫారెస్ట్ సిబ్బందికి అప్పగించారు. ఫారెస్ట్ సిబ్బంది జింకను అటవి ప్రాంతంలో వదిలారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టవిరుద్ధం అనడం దారుణం

- నిధులు లేని కార్పొరేషన్లు ఏర్పాటు వలన లాభమేంటి
- గత ప్రభుత్వాల సంక్షేమ పథకాలను రద్దుచేసిన సీఎం జగన్
- ఎన్డీఏ అభ్యర్థి గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ కృషి
- రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కె.ఎన్.రాజు, చిన్న సుబ్బయ్య



పులివెందుల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టక ముందు ఒక మాట, అధికారం చేపట్టిన తరువాత మరొక మాట మాట్లాడుతున్నారని ఎస్సీ వర్గీకరణ 2019 ఎన్నికల ముందు న్యాయబద్ధమని చెప్పి అధికారం చేపట్టిన తరువాత ఎస్సీ కులాన్ని ఎ, బి, సి, డి వర్గీకరణ చేయడం చట్ట విరుద్ధమని, ఇది మా చేతుల్లో లేదని చెప్పడం అన్యాయమని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో సోమవారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి బీటెక్ రవితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కె.ఎన్.రాజు, చిన్నసుబ్బయ్యలు మాట్లాడుతూ 1999 నుండి 2019 వరకు దివంగత నేత వైఎస్ఆర్, నారా చంద్రబాబునాయుడులు ఎస్సీ కుల వర్గీకరణకు మద్దతు ఇచ్చారని, దీనికి రాజ్యాంగ సవరణ అవసరమైనందున కోర్టులో కొట్టివేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాతయ్య, లక్ష్మిదేవి, తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## - సొంత తప్పులను ప్రతిపక్షాలపై నెడుతున్న వైకాపా :

వైకాపా ప్రభుత్వం సొంత తప్పులను మభ్యపెట్టేందుకు ప్రతిపక్షాలపైన నెడుతున్నారని, అవ్వ, తాతలకు అంగవైకల్యం వారికి పంపిణీ చేసే పింఛనుపై అధికార పార్టీ వాస్తవాలు దాచి తెదేపా పైన బురదచల్లే ప్రయత్నాలు చేస్తున్నారని తెదేపా అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కంట్రాక్టర్లకు నిధులు కేటాయంచడంతో ఖజానాలో నిధులు లేక అవి ఖాతాలలో మంజూరు కాలేదని, ఆ వాస్తవాలు బయటకు రానివ్వకుండా చంద్రబాబునాయుడు ప్రతిపక్ష పార్టీలు పింఛను పంపిణీపై ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసి వాలంటీర్లను దూరం చేయడం ద్వారా పింఛను పంపిణీ అడ్డుకున్నారంటూ అబద్దాలు చెబుతున్నారన్నారు. ప్రతి సచివాలయంలో కూడా 18మంది దాకా ఉద్యోగులు ఉన్నారని, వారందరు కూడా ఆ సచివాలయం పరిధిలోని పింఛనుదారులకు ఒక గంటలోపు పంపిణీ చేయవచ్చని ఎన్నికల కమీషన్ భావించి చట్టంలోని నియమాలను అనుసరించే వాలంటీర్లను పక్కన పెట్టడం జరిగిందన్నారు. కానీ వైకాపా నాయకులు మాత్రం ప్రతిపక్ష పార్టీలపై బురదచల్లి లబ్ధి పొందడం కోసం దిగజారుడు పనులకు పాల్పడుతోందన్నారు. ఏ బ్యాంకులోనైనా ఈ రోజు పింఛనుకు సంబంధించి నిధులు మంజూరయ్యాయో చూపించాలని వారి చేతకాని తనాన్ని పక్కవారిపై మోపి లబ్ధి పొందాలనుకోవడం దిగజారుడుకు నిదర్శనం అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలుసునని మీరు ఎన్ని అపనిందలు వేసినా ప్రజలు నమ్మరన్నారు.

## ఫించన్ల పంపిణీపై వైసీపీ తప్పుడు ప్రచారం
## అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులపై నిర్లక్ష్యం
## టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు ధ్వజం

రాజంపేట అర్బన్ , ఏప్రిల్ 1 ప్రభాతవార్త



పింఛన్ల పంపిణీ పై జగన్ సర్కార్ ఈరోజు రాత్రి చేస్తారు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తూ టిడిపి పై తప్పుడు ప్రచారం చేస్తోందని జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు ధ్వజమెత్తారు. ఒకటో తారీఖున అవ్వా తాతలకు ఇవ్వాల్సిన పింఛన్ సొమ్ములతోపాటు ఆరోగ్య శ్రీ కి ఇవ్వాల్సిన నిధులు 13 వేల కోట్లు మార్చి 16 నుంచి 30వ తారీకు లోపల అంటే 15 రోజుల్లోనే జగన్ రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం దోచిపెట్టేశారని, దీంతో పింఛన్ల సొమ్ము ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా నిధులు లేవని పేర్కొన్నారు. వారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది,గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులకొరతే కానీ ఎన్నికల కమిషన్ , తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి అడ్డు తగలడం లేదని స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వం,జగన్ రెడ్డి స్వార్థ రాజకీయం వల్ల పింఛన్ దారులు,వాలంటీర్లు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అదేవిధంగా ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి ఇంటి వద్ద పింఛన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని ఆయన ప్రశ్నించారు.ఖజానాలో నిధులు లేని విషయం వాస్తవ వాస్తవం కాదా అని ప్రశ్నించారు.1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేయడం సాధ్యమని,టిడిపి అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు 4000 రూపాయల పింఛను అందిస్తుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

## రైల్వేకోడూరు జనసేన అభ్యర్థి మార్పు ?
## పవన్ కళ్యాణ్ ను కలిసిన టీడీపీ -జనసేన నేతలు

రాజంపేట అర్బన్ , ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రైల్వే కోడూరు జనసేన అభ్యర్థిని మార్చనున్నారా? పిఠాపురం పర్యటనలో ఉన్న జనసేనాని పవన్ కళ్యాణ్ ను తెలుగుదేశం, జనసేన నేతలు కలిశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీలో అభ్యర్థిగా భావిస్తున్న ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ జనసేనాని సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. వారం రోజుల క్రితం పెదగలూరు మండలం ఎం ఆర్ పురం కు చెందిన భాస్కరరావును జనసేన రైల్వే కోడూరు అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే భాస్కరరావు అభ్యర్థిత్వంపై అటు జనసేన ఇటు టిడిపి నేతలు వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని జనసేన నేతలు పవన్ కళ్యాణ్ కు, టిడిపి నేతలు చంద్రబాబు నాయుడుకు వివరించారు. దీంతో పవన్ ,చంద్రబాబులు అభ్యర్థి మార్పుపై పై చర్చించినట్లు సమాచారం. ప్రధానంగా భాస్కరరావు కు వైసీపీ మూలాలు ఉన్నట్లు ఇరుపక్షాల నేతలు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ రూపానంద రెడ్డి ప్రతిపాదించిన అరవ శ్రీధర్ పై ఏకాభి ప్రాయం కుదిరినట్లు సమాచారం. ఆతర్వాతనే పవన్ కళ్యాణ్ అపాయింట్మెంట్ ఇచ్చినట్లు తెలిసింది. ఈ మేరకు పవన్ కళ్యాణ్ ను ఇంచార్జ్ రూపానంద రెడ్డి, రైల్వే కోడూరు జనసేన నేత , ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర కలిశారు. జనసేన నాయకత్వం శ్రీధర్ ను అభ్యర్థిగా నేడో ,రేపో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకుల ద్వారా తెలిసింది.

## పెన్నానది తీరా ప్రాంత రైతులకు 7గంటల కరెంట్‌ను కొనసాగించాలి

### నది తీర ప్రాంత గ్రామాల రైతులు విజ్ఞప్తి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని పెన్నా నదీతీర ప్రాంత రైతుల పంట ఎండిపోకుండా ఏడు గంటలు విద్యుత్ సరఫరా కొనసాగించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ ఈఈ శ్రీనివాసరెడ్డిని కలిసి రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంతో ఏడు గంటలు కరెంట్ అందించే వారని నీటిపారుదల శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు కలెక్టర్ పెన్నానది తీర ప్రాంతరైతులు వేసుకున్న బోర్ల ద్వారా నీటిని తీసుకుంటే కేసులు నమోదుచేయాలని అధికారులకు ఆదేశించిన సంగతి తెలిసిందే అన్నారు. కానీ పెన్నానదిలో పై భాగాన పారుతున్న నీటిని 70 అడుగుల లోతులో ఉన్న నీటిని బోర్లద్వారా వచ్చే ప్రసక్తే లేదని రైతులు వాపోతున్నారు. ఒకసారి గమనఇంచి రైతులకు ఏడు గంటలు కరెంట్ కొనసాగించి వారి పంటలను ఆదుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు విజ్ఞప్తి చేశారు. ఈ సంధబ్బంగా జిల్లా నీటి పారుదలశాఖ అధికారులతో ఆయన ఫోన్ ద్వారా మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం చేయాలని లేదంటే రైతులతో కలిసి ఉద్యమిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్నానది తీర ప్రాంత గ్రామాలనంగనూరుపల్లె కల్లూరు, రేగుళ్లపల్లెలకు చెందిన కల్లూరు నాగేంద్రారెడ్డి, యాలం శంకర్ తదితర రైతులు పాల్గొన్నారు.

## 20 మద్యం బాటిళ్లు స్వాధీనం



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : పోరుమామిళ్ల మండలం సీతారాంపురం క్రాస్ రోడ్డు వద్ద సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తనిఖీలు చేస్తుండగా పెద్ద ఎరసాల గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి సుబ్రమణ్యం అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా 20 మద్యం బాటిళ్లను తీసుకెల్తుండగా అతనిపై కేసు నమోదు చేసి వాటిని స్వాధీనం చేసుకున్నారు.

## చంద్రబాబు సభలో తన గౌరవాన్ని పెంచిన ప్రజలకు కృతజ్ఞతలు

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:

మార్చి 30వ తేదిన శనివారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం సభకు అశేశంగా పాల్గొని తన గౌరవాన్ని పెంచిన ప్రజలకు టిడిపి నాయకులకు, కార్యకర్తలకుటిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అశేష జనాదరణలతో చంద్రబాబు ప్రజాగళం సభ విజయవంతమైనట్లుఆయన సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. రెండు గంటల పాటు మండుటెండలో మిట్ట మధ్యాహ్నం చంద్రబాబు ప్రసంగం అద్యంతం ప్రజలు విన్నారన్నారు. విశేశ జనాదరణతో చంద్రబాబు ప్రజాగళం సభ విజయవంతమైనేపధ్యంలో స్థానిక వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డికి రాచ ముల్లుగా గుచ్చుకున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. వైసిపి సిద్ధం సభలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు వస్తే ప్రజాగళం సభకు ఒక ప్రొద్దుటూరు నియోజకవర్గంనుండి ప్రజలు అశేశంగా వచ్చారన్నారు. ప్రజాగళం సభలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లుపై చంద్రబాబు అవినీతి ఆరోపణలు గుప్పించారన్నారు. చంద్రబాబు చేసిన విమర్శలు నిజమని ప్రజలు భావిస్తున్నారని ఆయనతెలిపారు. తప్పకుండ రాబోయే ఎన్నికల్లో నిన్ను ఓటమిపాలు చేస్తారని దోషం చెప్పారు. పట్టణంలో అసాంఘీక కార్యకలాపాలకు వైసీపీ నాయకులు అడ్డాగా నిలిచారన్నారు. వంతల కోట్ల ఆస్థులు పెంచుకున్నారు తప్ప ప్రజలసంక్షేమం అభివృద్ధికి పాతర వేశారన్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆయన ఘంటాపథంగా చెప్పుకొచ్చారు. సిద్ధం సభ రోజున టిడిపి వారు ఫ్లెక్సీలు చించారని మాపై వైసిపి అభ్యర్థి రాచమల్లు ఆరోపణలు చేశారనివిమర్శించారు. కానీ పోలీసులు విచారణలో అడ్డుపడ్డ నిందిదులు వైసీపీ వారేనని స్పష్టం చేశారు. ఆర్ధిక నిందితులు వైసీపీ వారేనని స్పష్టం చేశారు. ఆర్ధిక సంవత్సరం ముగింపు కారణంగా మూడవ తేది రెండు పెన్షన్ పంపితీజరుపుతామన్న అధికారులు ప్రకటిస్తే అది మరిచిన వైసీపీ నాయకులు టిడిపిపై బురదజల్లడం దుర్మార్గమైన చర్యగా అభిప్రాయపడ్డారు. వాలంటీర్ల ద్వారా పింఛన్లను పంపిణి చేయకూడదన్న కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలుజారీ చేస్తే అది టిడిపికి అంటగట్టడం జమంజసం కాదన్నారు. తక్షణమే పింఛన్లను అధికారుల ద్వారా పంపిణి చేయాల్సిన బాధ్యత వారికి ఉందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, టిడిపి నాయకులు కొర్రపాడురామచంద్రారెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, మున్నా, జనసేన నాయకులు సుంకర మురళీలు పాల్గొన్నారు.

## అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

రాజంపేట అర్బన్ , ఏప్రిల్ 1 ప్రభాతవార్త



అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ నియామకాలు నిర్వహించారు. ఎంఎస్ఎన్ లాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ తెలంగాణ వారిచే ఈ నియామకాలు జరపగా100 మంది విద్యార్థులు అర్హత సాధించారు. వీరిలో రాత పరీక్ష, హెచ్ఆర్ రౌండులో 27 మంది విద్యార్థులు ఎంపికై ఉద్యోగ అర్హతను సాధించారు. ఈ నియామకాలు ఎంఎస్ఎన్ లాబరేటరీస్ హెచ్ఆర్ బృందం ఆంటోనీ జోషి, కే .అబ్రహం కు , డాక్టర్ పి. ద్వారకనాథ్ రెడ్డి ఆహ్వానించారు. క్యాంపస్ ఇంటర్వ్యూలలో కళాశాల నియామక బృందం మిస్టర్ నరసింహులు , డాక్టర్ ఎం శిరీష , డాక్టర్ ఎం హంస బేగ్ , మిస్టర్ ఎం మహేంద్ర పాల్గొన్నారు . కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత బృందానికి ప్రశంసలు తెలిపారు. ఈ ఒక్క సంవత్సరంలోనే ఈ నియామకం ఐదవ కంపెనీ చే క్యాంపస్ రిక్రూట్మెంట్ జరపటం విశేషం అన్నారు.కళాశాల యాజమాన్యం కార్యదర్శి డాక్టర్ సి గంగిరెడ్డి, కోశాధికారి సి అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ సి ఎల్లారెడ్డి, చైర్మన్ డాక్టర్ సి రామచంద్ర రెడ్డి లు నియామక కార్యక్రమాన్ని అభినందించారు.

## వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం

:పలువురు డాక్టర్ల చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభం



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త :

రోజురోజుకు అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు వివిధ గ్రామాల నుంచి పలు పనులపై పట్టణానికి వచ్చే సాధారణ ప్రజలు వేసవి తాపంతో ఒక లీటరు మంచినీటిని తాగాలన్నా లీటరు రూ.5 నుంచి 6 రూపాయలు చెల్లించే నేపథ్యంలో పట్టణంలోని పలువురి ప్రజలకు ఉచితంగా మంచినీటిని దాతల సహకారంతో ఇవ్వడమే కాకుండా ప్రతిరోజూ మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని దివ్య హాస్పిటల్ డాక్టర్ క్రాంతికుమార్, డాక్టర్ ఎలిచర్ల సాయినాథరెడ్డి, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల రాధాక్రిష్ణమూర్తి, మాజీ అధ్యక్షులు వేలూరి మురళిధర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు కేవి.సుబ్బారావు , ట్రెజరర్ మాలేపాటి సుధాకర్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేకర్‌తో పాటు పలువురు అన్నారు.సోమవారం సిద్దవటం రోడ్డులోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీవేంకటేశ్వరస్వామి, అభయాంజనేయస్వామి దేవాలయం తరపున 5 వ వార్షికోత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని పలువురి చేతుల మీదుగా ప్రారంభించారు. చలివేంద్రంకు సహకరించిన దాతలకు ఆలయ నిర్వాహకులు రమణ పలువురిని శాలువతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పూలే ఆశయ సాధన సమితి అధ్యక్షులు గురుమూర్తి, రిటైర్డ్ ఎంప్లాయ్ కత్తి బ్రహ్మయ్య, ఏ 1 జ్యువెలర్స్ కరిముల్లా, బండారు సురేష్, మాడపూరు రమణ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవిలో మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటుచేసి ప్రజల దాహార్తిని తీర్చడం మంచి విషయమన్నారు. మరికొందరు కూడా ముందుకు వచ్చి వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

## ఆవోపా సెక్రటరీ సి.వి.నాగేశ్వరరావు సేవలు అభినందనీయం

### : వైవీయూ ఈసీ.మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : ఆవోపా సెక్రటరీ సి.వి.నాగేశ్వరరావు సేవలు అభినందనీయమని వైవీయూ ఈసీ.మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, ఆర్యవైశ్య వర్తకసంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, జొన్నలగడ్డ సుధాకర్, కొలిశెట్టి సుబ్బారావుతో పాటు పలువురు అన్నారు. సోమవారం కీ.శే.మిట్టా వాసుదేవుడు జ్ఞాపకార్థం సందర్భంగా వారి సతీమణి సరస్వతమ్మ మరియు ఆవోపా సెక్రటరీ సీవి.నాగేశ్వరరావు సహకారంతో సుమారు 400 మందికిపైగా మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు ఆర్యవైశ్యప్రముఖులకు మరియు రత్నం ఇంగ్లీషు మడియం పాఠశాల కరస్పాండెంట్ రత్నం, బద్దెన కళాపీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి, చీదెళ్ల వెంకటసుబ్బయ్య, వల్లంకొండు సత్యనారాయణ, కొండపల్లి సుభాష్‌తో పాటు పలువురు నాయకులకు సి.వి.నాగేశ్వరరావుతోపాటు వైవీయూ ఈసీ.మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, ఆర్యవైశ్య వర్తకసంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బద్దెన కళాపీఠం ప్రధాన కార్యదర్శి సి.వి.నాగేశ్వరరావు కులమతాలకు అతీతంగా అనేక కమిటీలలో ఉంటూ నిరంతరాయంగా సేవా కార్యక్రమాలలో పాల్గొని వారివంతు సహయకార్యక్రమాలు అందించడం అభినందనీయమని వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో నేలపాటు గోవిందు ,ఓబులేసుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అనాథ వృద్దులకు చేయూత అభినందనీయం

### : మునిసిపల్ వైస్‌చైర్మన్ సాయి క్రిష్ణ



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త : అనేక రకాలుగా ఆసరా కోల్పోయిన అనాథ వృద్దులను అక్కున చేర్చుకుని వారి బాగోగులు చూసుకుంటున్నటువంటి ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ సేవలు అభినందనీయమని మున్సిపల్ వైస్‌చైర్మన్ రాచపూడి వెంకటసాయిక్రిష్ణ అన్నారు. సోమవారం రాజుపాళెం సిద్దిఖ్ జన్మదినం సందర్భంగా ఆనందనిలయం నిరాశ్రయ వసతిగృహంలోని అనాథ వృద్దులకు రుచికరమైన భోజనం, మజ్జిగ , పండ్లు, తినుబండారాలను మున్సిపల్ చైర్మన్ రాచపూడి సాయిక్రిష్ణ చేతుల మీదుగా పలువురికి వితరణ చేశారు. అనంతరం సాయిక్రిష్ణ మాట్లాడుతూ ఆసరా కోల్పోయిన అనాథవృద్దులను ప్రతి ఒక్కరూ ముందుకువచ్చి ఆదుకోవాలన్నారు. తమ సిబ్బంది రాజుపాళెం సిద్దిఖ్ పుట్టిన రోజు సందర్భంగా అనాథవృద్దులకు చేయూత నివ్వడం సంతోషకరమన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు రవికుమార్ ఆశ్రమానికి ఆటో కావాలని సహకారం అందించాలని సాయిక్రిష్ణ తనవంతు సహాయంగా రూ.3వేలు అందించారు.ఈ కార్యక్రమంలో మాలేపాటి కింణ్, పోతు గంటికిరణ్,దీక్షిత, గంటా వంశీ కృష్ణ, మల్లేముల మనోజ్‌కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రేపటి నుండి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు



దువ్వూరు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్నశింగనపల్లె గ్రామంలో బుధవారం నుండి 3రోజుల పాటు విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ పోతురాజు, శ్రీమల్లెలమ్మ తల్లి, భైరవ కొండయ్యస్వామి విగ్రహప్రతిష్ట మహోత్సవాలు బుధ, గురు, శుక్రవారాల్లో చేపడుతున్నట్లు తెలిపారు. 3వ తేది బుధవారం గణపతి పూజ, రక్తబంధము, మంగళహారతి, అఖండదీపారాధన,కాలపూజ, అభిషేకాలు, 4వ తేదిన గురవారం యంత్రములకు అభిషేకం, గ్రామోత్సవం, మంగళహారతి, దీక్షా హోమం కార్యక్రమాలు ఉంటాయన్నారు. 5వ తేదిన శుక్రవారం యంత్రవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు అలాగేప్రాణపత్రిష్ట, గర్ధపూజ, రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. చివరిరోజైన శుక్రవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పటుచేశామని, వివిధ గ్రామ ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

## రచయిత డాక్టర్ ప్రభాకర్‌కు ఉగాది నంది అవార్డు



ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త: ప్రముఖ రచయిత డాక్టర్ ఎం.ప్రభాకర్ ఉగాది స్వర్ణ నంది అవార్డుకు ఎంపికయ్యారు. ఏప్రిల్ నెల 14వ తేది హైదరాబాదులోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిర్‌తెలంగాణ సారస్వత పరిషత్తు భవనం నందు ఆదర్శ కళానిలయం వారు నిర్వహించే కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. అసెంబ్లీ విప్ రాయచోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి దగ్గర ఓఎస్డీగా పనిచేస్తున్న మన కడప జిల్లా వాసి, ప్రముఖ సాహితీవేత్త రాజన్న కవి అల్లుడులైన డాక్టర్ ఎం.ప్రభాకర్ ఈ అవార్డు పొందపడం పట్ల పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అటు కళారంగానికి ఇటు సాహిత్య రంగానికి ఎనలేని సేవలుచేస్తున్న ఇలాంటి వ్యక్తి అవార్డు పొందడం ఎంతో గర్వకారణం అని కవులు, కళాకారులు, రంగస్థలం నటులు పలువురు అభినందించారు.

## రాజంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా నాసరుద్దీన్ బాధ్యతలు



రాజంపేట అర్బన్ , ఏప్రిల్ 1 ప్రభాతవార్త

రాజంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సయ్యద్ నాసరుద్దీన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత అధ్యక్షుడు సురేంద్ర బాబు నుంచి బాధ్యతలు స్వీకరించారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా ఎం. చంద్రశేఖర్, కోశాధికారిగా వివి రమణ, ఉపాధ్యక్షులుగా వై .సురేష్ రాజు ,జే .నారాయణ, జాయింట్ సెక్రటరీగా సుదర్శన్ రెడ్డి, ఎం.గోవర్ధన్ రెడ్డి, నాగేశ్వర్ చౌదరి, మహిళా ప్రతినిధిగా బి .శోభారాణి ఎన్నికయ్యారు

డాక్యుమెంట్స్ పోయినవి

ఎస్.చెంచు లక్ష్మమ్మ D/No.42/477-76 NGO కాలనీ,చిన్న చౌక్, కడప 1.S. చెంచు లక్ష్మమ్మకు అనుకూలంగా పి. సుబ్బరాయుడు అమలు చేసిన 07.12.1998 తేదీ పత్రం నెం.6075/1998లో రిజిస్టర్ చేయబడిన గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్. 2.22.11.1983 నాటి డాక్యుమెంట్ నెం.5693/1983లో పి.గంగి రెడ్డి పి.సుబ్బరాయుడికి అనుకూలంగా నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్స్ అప్సర సర్కిల్ దగ్గర పోయినవి దొరికినచో కింది నెంబర్కు తెలుపగలరు 8919454213